ఆ కాయ పండాలి. అంతవరకు ఆగాలి.

మనస్సుకు హృదయంలోనే ఉండాలి అని ఉంది. కాని మన సంస్కారములు మనస్సును హృదయం నుండి బయటకు లాగుకొని వస్తున్నాయి. ఆ సంస్కారములను తొలగించుకోవటానికే సాధన అవసరం. సంస్కారములు ఎక్కడనుండి వస్తున్నాయి అని కంగారు పడవద్దు. ఒకప్పుడు ఇష్టపడి వాటిని నువ్వు తెచ్చుకొన్నావు. ఇవాళ వాటిలో పొరపాటు ఉందని గ్రహించావు. వాటిని తొలగించుకొనే ప్రయత్నం చేస్తున్నావు. దేహమునకు వయస్సు తక్కువ కాని నీ సంస్కారములకు వయస్సు చాలా ఎక్కువ. ఆ సంస్కారములను తొలగించు కోవటానికి నీ శక్తి చాలదు. సత్పురుషులతో సహవాసం చెయ్యి. సత్పురుషులతో సహవాసం వలన నీలోని సంస్కారములను తొలగించుకొనే శక్తి నీకు కలుగుతుంది. ఎందులోను అతిగా ఉండవద్దు. మధ్యేమార్గములో ప్రయాణం చెయ్యి. మధ్యేమార్గమును అవలంభించుట వలన సురక్షితంగా గమ్యాన్ని చేరతావు. శరీరమును, మనస్సును ఎక్కువగా హింసపెట్టవద్దు. సత్యానుభవం పొందాలంటే మన శరీరము, మనస్సు మనకు సహకరించాలి. మన మనస్సు, మన శరీరం మనకు సహకారం చెయ్యాలంటే ఆహారనియమం అవసరం. అందువలన ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

మనస్సు ప్రపంచమును చూస్తోంది. మనస్సుకు వెలుగు ఎక్కడనుండి వస్తోంది? దేవుని దగ్గర నుండి వస్తోంది. ఎవడి దగ్గరనుండి మనస్సుకు వెలుగు వస్తోందో వాడు లేడు అనుకొంటున్నాము. ఇంతకంటే ఆశ్చర్యం ఏముంటుంది. ప్రయాణం అయ్యి ఎక్కడికైనా వెళ్ళేవారిని మీరు ఎక్కడికి వెళుతున్నారు అని అడిగితే మాకు తెలియదు అంటే ఎలా ఉంటుంది? అలా ఉంది మనం చేసే సాధనలు. మన లక్ష్యం ఏమిటి? మన గమ్యం ఏమిటి? దేనిని పొందటానికి మనం సాధన చేస్తున్నాము అనేది ముందు తెలియాలి కదా! బుద్ధుడు, రామకృష్ణపరమహంస, రమణమహర్షిలాంటివారు ఇప్పుడు మనకు ఎక్కడ దొరుకుతారు? చైతన్యస్థాయిలో మనకంటే అభివృద్ధి పొందిన వారిస్నేహం చేస్తే ఆ స్థితిని మనం కూడా అందుకోవాలనే బుద్ధి మనకు కలుగుతుంది. మహాత్ముల దర్శనం వలన, సత్పురుషుల సహవాసం వలన మనం వెంటనే ఆ స్థితిని అందుకోలేకపోయినా, ఆ స్థితిని అందుకోవాలి అనే తపన వస్తుంది.



ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 19 | సంచిక : 09 | మే 2014

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక
పేజీలు : 12
గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)
చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 15/-
చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥
పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....
చించినాడ
16-03-2014
1995

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు. 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 16-03-2014, చించినాడ)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మన హృదయంలో ఒక నిజం ఉంది. ఇప్పుడు మనం శరీరంతోటి, మనస్సుతోటి ఎలా తాదాత్మ్యం పొందుతున్నామో అలాగ మన హృదయంలో ఉన్న నిజంతోటి తాదాత్మ్యం పొందాలి. అప్పుడు ఈ సృష్టి అంతా కూడా ఎండమావులకింద కనిపిస్తుంది. ఎండమావి అంటే అక్కడ నీళ్ళు ఉన్నట్లు కనిపిస్తాయి కాని దగ్గరకు వెళ్ళి చూస్తే అక్కడ నీళ్ళు ఉండవు. సత్యానుభవం పొందినవాడికి ఈ సృష్టిలో ఎక్కడా ఆకర్షణ లేకపోవటానికి కారణం ఏమిటి? అంటే ఇది అంతా కూడా ఎండమావి కింద వాడికి కనిపిస్తుంది, అంటే అక్కడ ఏమీలేదు అని వాడికి తెలుస్తూ ఉంటుంది. నువ్వు ఆ స్థితికి వెళ్ళి చూస్తే ఈ జన్మించటం, మరణించటం, మరలా జన్మించటం, మరణించటం ఇవన్నీ కూడా అసత్యమే. ఈ దేహమే నేను అనుకొనే బుద్ధి వలన నేను చనిపోతున్నాను అని, పుడుతున్నాను అని, కష్టాలు అనుభవిస్తున్నాను అని ఇలా అనిపిస్తూ ఉంటుంది. నీ హృదయంలో ఉన్న సత్యం నీకు అనుభవంలోనికి వచ్చే వరకూ నువ్వు కాని దేహాన్ని నువ్వు అనుకోవటం, నువ్వు కాని మనస్సును నువ్వు అనుకోవటం, వాటితో తాదాత్మ్యం పొందటం, ఆ దేహం చనిపోయేటప్పుడు కంగారుపడటం, బాధపడటం, ఇంక ఉండమేమో అని అనుకోవటం యివన్నీ జరుగుతూ ఉంటాయి. వీటి అన్నింటికి కారణం దేహబుద్ధి. మనం మాట్లాడే మాటలు, మనం చేసే పనులు,

మనకు వచ్చే ఆలోచనలు, మనం చేసే పూజలు యివన్నీ కూడా మనలో ఉన్న దేహబుద్ధి నశించటానికి మనకు సహకరించాలి. ఎలక్షన్‌లో పోటీ చేసేవాడు ఎవరిని కలిసి ఏమి మాట్లాడినా, డబ్బు ఖర్చుపెట్టినా, మరోరకంగా మరోరకంగా ఏ పనులు చేసినా ఎలక్షన్‌లో నెగ్గటమే ప్రయోజనంగా పెట్టుకొంటాడు అలాగే సాధకుడు ఏమి చెయ్యాలి అంటే ఏ మాట మాట్లాడినా, ఏ పని చేసినా దేహబుద్ధిని నశింపచేయటమే గమ్యంగా పెట్టుకోవాలి.

వారు అలా ఉన్నారు, వీరు ఇలా ఉన్నారు అని అనుకరణ వద్దు. ఆధ్యాత్మిక అభివృద్ధికి భయం అడ్డువస్తూ ఉంటుంది. భయం కూడా నిజంకాదు, అది కూడా కల్పితమే, అది కూడా తలంపే. అందుచేత వీటిని తగ్గించుకొంటూ నెమ్మదిగా, నిదానంగా పనిచేసుకొంటూ రావాలి. ఏదైనా అవసరమైతేనే మాట్లాడు. అవసరంలేని మాటలు మాట్లాడవద్దు. అవసరం లేకుండా డబ్బు ఖర్చుపెట్టవద్దు. దుబారాతనం వద్దు. అవసరంలేని పనులు చెయ్యవద్దు. సాధకుడు ప్రతీక్షణం కూడా బహుజాగ్రత్తగా ఉండాలి. అజాగ్రత్తపనికిరాదు. శరీరం పుడుతుంది, శరీరం పెరుగుతుంది, శరీరానికి ముసలితనం వస్తుంది, శరీరం మరణిస్తుంది. అయితే ఈ శరీరం చనిపోకముందే మీ హృదయంలో ఉన్న విషయాలు అన్నీ ఖాళీ అవ్వాలి. అప్పడు హృదయంలో ఉన్న సుఖం, శాంతి పొంగివచ్చి మీ సహస్రారాన్ని ముంచేస్తుంది. మేము సుఖంగాలేము, మేము శాంతిగా లేము అని చాలామంది అంటూ ఉంటారు. ఈ ప్రపంచానికంతా పంచిపెట్టేటంత శాంతి మీ హృదయంలో ఉంది. అది తెలియకపోవటంవలన మీరు అలా అనుకొంటున్నారు. హృదయంలో ఉన్న సత్యం మీకు అనుభవంలోనికి వచ్చినప్పడు మీ ద్వారా సుఖం, శాంతి లోకమంతా ప్రవహిస్తుంది. ఈ ప్రపంచంలో బాహ్యమైన పనులు చేయటం ద్వారా ఎవరూ ఇవ్వలేనటువంటి శాంతిని, సుఖాన్ని అప్పడు మీరు మానవజాతికి అందించగలరు.

నేను పుట్టాను అని చెప్పేది, నేను చనిపోతున్నాను అని చెప్పేది కూడా మనస్సే. దానిని ధ్వంసం చేయటానికి, దానిని వేరుతో సహా నాశనం చేయటానికి, దానిని కాల్చి బూడిద చేయటానికి ప్రయత్నం చేయండి, నీ సాధనను అంతా దానిమీదే గురిపెట్టు. మీ హృదయంలో ఉన్న సొమ్ము ఏమిటో మీకు తెలియటంలేదు. హృదయంలో ఉన్న శాంతి మీలో ఒక్కరికి





మహర్షిగారు చెప్పిన ఈ వాక్యం చూడండి, ఉపనిషత్‌లలో కూడా ఇంత బాగాలేదు. ఆయన ఏమన్నారు అంటే మీరు ఇతరులకు ఇచ్చింది అది డబ్బుకాని, ఒక పండుగాని అది నీకే తిరిగివస్తుంది అన్న సంగతి నీకు తెలిస్తే యితరులకు ఇవ్వకుండా ఎలా ఉండగలవు.

**(సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 1995)**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

దేహమునకు ఒక ఇల్లు ఎలా అయితే ఉందో అలాగే నీ మనస్సుకు కూడా ఒక ఇల్లు ఉంది. అది హృదయమే. ఇప్పడు మనం ఇంటిదగ్గరనుండి యిక్కడకు వచ్చాము, తిరిగి మన యింటికి వెళ్ళిపోవాలి. అలాగే మనస్సు ఎక్కడనుండి వచ్చింది హృదయంలోనుండి వచ్చింది. అది హృదయంలోనికి వెళ్ళిపోవాలి. అక్కడకు వెళితేనే సుఖం, శాంతి. దేవుడు ఎక్కడ ఉన్నాడు? మన హృదయంలోనే ఉన్నాడు. అదే మన నిజమైన ఇల్లు. మన ఇల్లు మన లోపలే ఉంది. ఆ ఇంటిలోనికి ఎప్పడైతే జారిపోయావో అప్పడు ప్రకృతి నిన్ను విడిచిపెడుతుంది, దుఃఖం నిన్ను విడిచిపెడుతుంది. నీవు చేసే పూజలు, జపాలు, ధ్యానాలు అన్నీ కూడా నీ మనస్సును ఆ ఇంటిలోనికి పంపటానికి ఏర్పాటు చేసినవే. మనస్సుకు స్వస్థలం హృదయమే. మనస్సును హృదయస్థలంనందు నిలబెట్టి ఉంచటమే భక్తి, అదే యోగము అని భగవాన్ చెప్పారు.

ప్రపంచమునకు అంతటికీ చక్రవర్తి అవ్వటంకంటే నిర్వాణస్థితిని పొందటం ఉత్తమమైనది, ఉదాత్తమైనది అని బుద్ధుడు చెప్పాడు. చక్రవర్తి పదవి మాయ కాని నిర్వాణస్థితి అనేది సహజస్థితి, అది నిజమైనస్థితి. నిర్వాణస్థితి అనుభవంలోనికి వచ్చినవాడికి చక్రవర్తి పదవి గడ్డిపరకలాగ అనిపిస్తుంది. మనస్సుకు ఏకాగ్రత వస్తే, నిర్మలత్వం వస్తే, మనస్సుకు లోచూపు కలిగితే గుమ్మం దగ్గరకు వచ్చిన మనిషి ఇంటిలోనికి రావటం ఎంత తేలికగా వచ్చేస్తాడో అంత తేలికగా నిర్వాణస్థితి వస్తుంది. గుమ్మం దగ్గరకు రావటానికే మనం చేసే సాధనలు అన్నీ. గుమ్మం దగ్గరకు వచ్చిన తరువాత లోపలకు వెళ్ళటం ఎంతసేపు. మనం కంగారుపడకూడదు. మన ప్రయత్నం పండాలి. మనం చేసే సాధన పండిన తరువాత వస్తువు అనుభవంలోనికి వస్తుంది. సాధన పిందె దశలో ఉన్నప్పడే కంగారుపడితే ఎలాగ? పిందె పెరిగి కాయ అవ్వాలి,

ఎక్కువకాలం ఉండాలనుకోవటం తలంపు. నీ హృదయంలో ఉన్న నిజం తప్పించి అన్నీ తలంపులే. నీ హృదయం యొక్క లోయలలోనికి నువ్వు దిగితే, నీ స్వరూపం నీకు అర్థమైతే ఇంక ఈ దురవస్థలు లేవు, అసంతృప్తులు లేవు. ఉన్నదల్లా సత్యం ఒక్కటే. సత్యానికి జన్మలేదు, పునర్జన్మ లేదు, దానికి శరీరం లేదు. గాఢనిద్రలో నీకు శరీరం గొడవ ఉందా? లేదు. అక్కడ తలంపులు లేవు తలంపు లేనప్పుడు శరీరం లేదు, నీకు తలంపు వచ్చినప్పుడు శరీరం కనిపిస్తోంది. నిద్రలో నీకు తలంపు లేనప్పుడు శరీరం గొడవలేదు, మనస్సు గొడవలేదు, ప్రపంచం గొడవలేదు, ఏ గొడవలేదు. అక్కడ సుఖంగా ఉన్నాము. గాఢనిద్రలో ఆనందం ఉంది, ఎరుకలేదు. ఇప్పడు ఎరుక ఉంది, ఆనందం లేదు. అక్కడ ఉన్న ఆనందం, ఇక్కడ ఉన్న ఎరుక ఒకేసారి మనకు అనుభవంలోనికి రావాలి. మీ హృదయంలో ఉన్న బంగారాన్ని శాస్త్రాలతో సంబంధం లేకుండా మీకు అనుభవంలోనికి తీసుకొనిరావాలి, అదీ టీచింగ్ అంటే.

ఐయామ్ దట్ ఐయామ్. ఉన్నాను, ఆ ఉన్నదేదో నేనై ఉన్నాను. ఇది బైబిల్ వాక్యం. ఆ ఉన్నది ఎవరు అంటే నువ్వు నేను, నేను అని చెప్పే నేను కాదు. అది రైట్ ఐ. నువ్వు నేను, నేను అంటున్నావు కదా ఆ నేను దేహానికి పరిమితం, మనస్సుకు పరిమితం, యింద్రియాలకు పరిమితం, చావు పుట్టుకలకు పరిమితం. అది రాంగ్ ఐ, ఫాల్స్ ఐ. దీనికి పరిమితులు ఉన్నాయి. ఆ రాంగ్ ఐ ఉన్నప్పడు మనకు రాంగ్‌తింకింగ్ వస్తుంది. స్వపరబేధం వస్తుంది. బైబిల్‌లో చెప్పింది మనం అనుకునే నేను కాదు. అది రైట్ ఐ, అది సత్యగతమైన నేను. దానికి చావు పుట్టుకలతో సంబంధం లేదు, లోకాలతో సంబంధం లేదు, దానికి పరిమితులు లేవు. రైట్ ఐకి ఫ్రీడమ్ ఉంది, హేపీనెస్ ఉంది. రాంగ్ ఐకి ఫ్రీడమ్ లేదు, హేపీనెస్ లేదు. ఈ రాంగ్ ఐకి, రైట్ ఐకి తేడా మీకు తెలియాలి. మనం నేను, నేను అని చెప్పేది రాంగ్ ఐ, ఫాల్స్ ఐ, ఇది దేహానికి పరిమితం. ఇది చావు పుట్టుకలు అనే చక్రంలో తిరుగుతూ ఉంటుంది. బైబిల్‌లో ఉన్నాను, అది నేనై ఉన్నాను అని చెప్పేది రైట్ ఐ. చావుపుట్టుకలు అనే చక్రానికి సంబంధం లేకుండా, వీటి అన్నింటికి అతీతంగా ఉన్నది రైట్ ఐ. ఏది రైట్ ఐ, ఏది రాంగ్ ఐ అని స్పష్టంగా వాటిలో ఉన్న తేడా చెపుతున్నాడు. అది మీరు పట్టుకోవాలి. ఉన్నాను అంటే ఆ ఉన్నది మనం అనుకొనే నేను కాదు. ఆ ఉన్నదానికి, మనం చెప్పకొనే నేనుకు సంబంధం లేదు. దీనితో సంబంధం లేకుండా అది ఉంది. అది మీకు గుర్తింపు రావాలి. ఇంతకంటే క్లారిటీగా ఎక్కడ చెపుతాడు. రమణ





అనుభవంలోనికి వస్తే ఈ ప్రసంగాల యొక్క ప్రయోజనం నెరవేరినట్లే. ఇది బాహ్యమైన వ్యక్తుల ద్వారాగాని, బాహ్యమైన పదార్థాల ద్వారాగాని వచ్చేదికాదు. ఆ హేపీనెస్ ఇండిపెండెంట్‌గా రావాలి. ఈ శరీరం ఉండగా ఆ ఉన్నతమైన, ఉత్కృష్టమైన, ఉత్తమోత్తమమైన సుఖం నీకు అనుభవంలోనికి వస్తే అది నీ కడసారి జన్మ. అప్పడు నీకు శరీరం ఉన్నా, శరీరం పోయినా ఏమీ అనిపించదు. మనస్సును ధ్వంసం చెయ్యటానికి ప్రయత్నం చెయ్యి అంటే అవసరం లేకుండా నీ మనస్సు పొంగటానికి ఏమీ మాట్లాడవద్దు. గాలివాన వచ్చి పెద్దకొండను తాకుతూ ఉంటే ఆ కొండ కదులుతుందా, కదలదు. నువ్వు సత్యాన్వేషకుడివి అయితే, ఈ శరీరం ఉండగా మోక్షసుఖాన్ని పొందాలి అనుకుంటే ఆ కొండ గాలికి కదలకుండా ఎలా అతీతంగా ఉందో అలాగ స్తోత్రాలకు, నిందలకు అతీతంగా కదలకుండా సమానంగా ఉండేటట్లు నీ మనస్సును తయారుచెయ్యి, అలాగ నీ మనస్సుకు ట్రైనింగ్ ఇయ్యి. లోకంలో రాగద్వేషాలు సహజంగా ఉంటాయి. లోకం అంటే నింద, స్తుతి ఉంటుంది. అవి ఉండటం మంచిదే. ఎందుచేతనంటే నీ మనస్సు ఎంతవరకు సమానంగా ఉంటుందో మీరు చూసుకోవటానికి అవకాశం ఉంటుంది.

నువ్వు ఎన్నిసార్లు వేదాలు చదివినా జగమే మాయ, బ్రతుకే మాయ వేదాలలో సారమింతేనయా అని పాటపాడారు కదా! ఆశ, మోహములను దరికి చేరనీయకు. కష్టసుఖాలు కావిడికుండలు. ఇవాళ సుఖంగా ఉన్నాము అని రోజులు అన్నీ ఇలాగే వెళ్ళిపోతాయని అనుకోకు, మరల కష్టాలు రావచ్చు. ఇవాళ కష్టంగా ఉందని ఎప్పడూ రోజులు ఇలాగే ఉంటాయని అనుకోవద్దు, మరల సుఖాలు రావచ్చు. ఇవన్నీ స్వప్నం. నువ్వు పుట్టింది మొదలు చనిపోయేవరకు నీ రోజులు ఒకేరకంగా వెళ్ళవు. సుఖాలు వస్తాయి, కష్టాలు వస్తాయి, ఏవో గొడవలు వచ్చి నీ నెత్తిమీద పడుతూ ఉంటాయి. ఇదంతా స్వప్నం, ఇదంతా మాయ. అదే వేదాలలో సారం. ఈమధ్య హైదరాబాద్‌నుండి ఒకరు వచ్చారు. మీ సమస్య ఏమిటి అని అడిగాను. మా అబ్బాయి 11వ సం॥లో చనిపోయాడు. మా అబ్బాయి జ్ఞాపకం వస్తున్నాడు, దుఃఖం వస్తోంది అని చెప్పారు. యిదే కర్మరహస్యం. మిమ్మల్ని మీ అబ్బాయి గురించి దుఃఖపడమని బయటనుండి ఎవరూ చెప్పటంలేదు. దేహం యొక్క ప్రారబ్దం జ్ఞాపకం రూపంలో వస్తుంది. మీ యింట్లో ఎవరైనా చనిపోతే వారు ఎప్పడైనా

మీకు జ్ఞాపకం వస్తూ ఉంటారు. ఆ జ్ఞాపకం వచ్చినప్పుడు దుఃఖం వస్తుంది. జ్ఞాపకం రాదు అనుకోండి దుఃఖం రాదు. ఎవ్విరితింగ్ ఈజ్ ఎండెడ్ యిఫ్ యు ఫర్‌గెట్. ఫర్‌గెట్ వచ్చేస్తే ఇంక నీకు దుఃఖం రాదు. కాని ప్రారబ్దం ఏమి చేస్తుంది అంటే జ్ఞాపకం రూపంలో వచ్చి దానిని అనుభవింపచేస్తుంది. యిప్పుడు మీ అబ్బాయి మీకు జ్ఞాపకం రాడు అనుకోండి మీకు దుఃఖంలేదు. జ్ఞాపకం వస్తున్నాడు కాబట్టి దుఃఖం వస్తోంది. అంటే ప్రారబ్ధం జ్ఞాపకం రూపంలో మిమ్మల్ని తరుముతోంది. మీరు ఫర్‌గెట్ చేస్తే ఏమీ లేదు.

కర్తృత్వం, భోక్తృత్వం ఈ రెండూ ఉన్నవారికి శరీరం అంటే చాలా యిష్టం ఉంటుంది. నాకు పునర్జన్మ ఉందా అని ఒకరు బుద్ధుడిని అడిగారు. పునర్జన్మ అంటే శరీరం రావటం. నాకు పునర్జన్మ ఉందా అని నన్ను అడుగుతావు ఏమిటి? నీకు శరీరం అవసరం ఉందో, లేదో నీకు తెలియటం లేదా? మీకు శరీరం అవసరం ఉంటే అది వస్తుంది, అవసరం లేకపోతే రాదు. ఇక్కడ మనిషికి కర్తృత్వం ఉందికదా! భోక్తృత్వం ఉందికదా! ఇంక శరీరం వచ్చి తీరుతుంది. మీకు శరీరం రాదు అనుకోండి ఈ కర్మానుభవం ఎవడు అనుభవిస్తాడు. అందుచేత మీరు మనస్సును ధ్వంసం చెయ్యండి. దురాచారాలు, దుర్గుణాలు ఏ మనస్సులో అయితే ఉన్నాయో దానిని వేరుతో సహా కాల్చి బూడిద చెయ్యండి. చావటం, పుట్టటం, మరల చావటం పుట్టటం తప్పించి మనకు ఇంకోపని లేదు. నువ్వు కాని దేహాన్ని నువ్వు అనుకొంటున్నావు కదా, ఇలా ఎంతకాలం అయితే అనుకొంటున్నావో అంతకాలం వేలాది జన్మలు ఇలా జరిగిపోతూ ఉంటాయి. దీనిని ఎవరూ ఆపుచేయలేరు. నీకు ట్రూత్ తెలిసే వరకూ ఇలా జన్మించటం, మరణించటం తప్పదు. అదే బైబిలులో చెపుతాడు యు మస్ట్ నో ది ట్రూత్ అండ్ ద ట్రూత్ ఓన్లీ షల్ మేక్ యు ఫ్రీ. సత్యానుభవం కలిగే వరకూ ఈ శరీరాలు, పుణ్య పాపాలు, లాభనష్టాలు, మంచిచెడ్డలు, యిరుగుపొరుగు వారు అని, స్నేహితులు విరోధులు అని ఈ మానవతా సంబంధాలు యివే నిజం కింద మీకు అనిపిస్తూ ఉంటాయి. సత్యం నీకు తెలిసే వరకూ ఈ శరీరాలనుండి కాని, రాగద్వేషాలనుండికాని, ఆశామోహములనుండి కాని నీకు విడుదల లేదు.

నీ హృదయంలో ఒక నిజం ఉంది. దాని స్వభావం శాంతి, దాని స్వభావం సుఖం, దాని స్వభావం ఉండటం. చావు పుట్టుకలతో దానికేమీ సంబంధం లేదు. అది నీవై





చేసాము అనుకొంటున్నాము. యిప్పుడు ఎలక్షన్లు వస్తున్నాయి. ఎవడు నెగ్గుతాడో, ఎవడు ఓడిపోతాడో అది వాడి తెలివితేటలమీద ఆధారపడి ఉండదు. అది ఈశ్వర నిర్ణయం ప్రకారం జరుగుతుంది. ఆయన సంకల్పంతోటి నీ సంకల్పం కలిసినప్పుడు నేనే చేసాను అని నువ్వు అనుకొంటావు. కీర్తికాంక్ష కామక్రోధముల కంటే బలీయమైనది. అందుచేత మీరు మంచి పనులు చేయండి కాని గౌరవంకోసం ఏదీ చెయ్యవద్దు. కీర్తికాంక్ష కూడా అదొక వాసన, దానిని రానివ్వకండి, అది కూడా పునర్జన్మలను తీసుకొని వస్తుంది. వీటిలోనుండి తప్పకొన్న మూలంగా మేము సుఖపడుతున్నాము. యిప్పుడు ఈ జన్మ ఎంత అబద్ధమో రాబోయే జన్మలు కూడా అంతే అబద్ధం. ఈ జన్మల గురించి ఆలోచించి నీ కాలాన్ని వృధా చేసుకోవద్దు. వీడు ఏమంటున్నాడు అంటే మీరు చెప్పే తత్వం అటుంచండి ఇప్పుడు మేము ఏదైనా మంచి పనులు చేసాము అనుకోండి. మంచి పనులు చేయటంవలన మేము స్వర్గానికి వెళ్లటం జరుగుతుందా! అని అడుగుతున్నాడు. స్వర్గానికి వెళ్లవచ్చు కాని ఇప్పుడు మనం ఇక్కడ కూర్చుని మాట్లాడుకొంటున్నాము కదా! యిది ఎంత నిజమో స్వర్గం కూడా అంతే నిజం. ఇవి ఏమీ పారమార్థిక సత్యంకాదు. యింకోటి మీరు ఏలోకానికి వెళ్లినా మీకు సుఖం లేదు. అవి పెర్మనెంట్ కాదు, అవి నిజంకాదు, అక్కడ నుండి బయటకు పంపేస్తారు. అవి కూడా మనోకల్పితాలే. మీరు ఏదైనా పుణ్యం చేస్తే స్వర్గలోకంలో కొంతకాలం ఉంటారు. అక్కడ ఒక శరీరం ఇచ్చి ఎంజాయ్ చెయ్యమంటారు. తరువాత మరల ఈ భూమి మీదకు పంపేస్తారు. ఇవన్నీ మనకు నష్టాలు. స్వర్గానికి వెళితే ప్రమాదం ఏమిటి అంటే అక్కడ భోగాలు ఉంటాయి కదా! వాటిని ఎంజాయ్ చేయటంవలన కొత్తవాసనలు పుడతాయి. ఆ భోగవాసనలు అన్నీ మరల కొత్త శరీరంలో వచ్చేస్తాయి. అంటే చివరకు నిల్వకంటే తీర్చవలసిన అప్పు పెరిగిపోతుంది. అంటే మనం పోగొట్టుకోవలసిన వాసనలు పెరిగిపోతాయి. అందుచేత ఇదంతా మనకు అనవసరం. మీకు సబ్జక్టు సరిగా అవగాహన లేకపోవటం వలన స్వర్గానికి వెళ్లిపోదాం అనిపిస్తుంది కాని ఒకవేళ మీరు స్వర్గానికి వెళ్లినా ఈ చించినాడలో కూర్చోవటం ఎంత నిజమో ఆ స్వర్గాలు కూడా అంతే నిజం. పునర్జన్మ లేకుండా చేసుకోమంటారా అని ప్రశ్న! అవును తప్పకుండా చేసుకో. పునర్జన్మ గురించికాని, చావు గురించికాని గాఢనిద్రలో నువ్వు ఆలోచిస్తున్నావా? లేదు. ఎందుచేతనంటే అక్కడ తలంపులు లేవు. చనిపోవాలనేది తలంపు,

నిజం ఒక్కసారి మెరిసినట్లు కనిపిస్తుంది అంటే సడన్‌గా మీకు స్ఫురిస్తుంది. అది ఎప్పుడు స్ఫురిస్తుందో మనం చెప్పలేము. అలా స్ఫురించేటట్లు చేయలేకపోతే ఈ సబ్జక్టు అనవసరం. రామకృష్ణుడు ఏమన్నాడు అంటే మీలో ఎవరికైనా దుఃఖం ఉంటే కనీసం ఒకరి దుఃఖంలో అయినా భాగం పంచుకోగలిగితే అంతకంటే ఏమి కావాలి?

లాభనష్టాలు అన్నీ మనోకల్పితాలే. ఒకవేళ మీకు ఏదైనా లాభం వచ్చింది అనుకోండి, వస్తే రానివ్వండి కాని దాని నుండి ప్లెజర్ తీసుకోవద్దు. నాకు వచ్చే జన్మ ఉందా, ఆ జన్మలో ఈ కర్మలు అనుభవిస్తానా అని అడగటం నువ్వు మానటంలేదు. భగవాన్ ఏమంటున్నారు అంటే నువ్వు నిద్రలో ఉండగా నేను వచ్చే జన్మలో ఎక్కడ పుడతాను అనే ఆలోచనలు వస్తున్నాయా? యివన్నీ తలంపులే. కోపం ఒక తలంపు, భయం ఒక తలంపు, అసూయ ఒక తలంపు, అన్నీ తలంపులే. పుట్టింది ఎవరు? శరీరం పుట్టింది. దాని గురించి అదే ఆలోచించుకొంటుంది నీకెందుకువయ్యా ఆ గొడవలు. దాని అర్థం ఏమిటి అంటే ప్రారబ్ధం ఎవరికి? దేహానికే కదా! దేహాన్ని ప్రారబ్దానికి వదిలెయ్యి. దానికి ఊరేగింపులు వస్తాయో, అవమానాలు వస్తాయో, అధికారం వస్తుందో ఏదో ఒకటి వస్తుంది. అదీ నిజం కాదు, ఇదీ నిజంకాదు. దాని గొడవ నీకు వద్దు. భగవాన్ ఏమన్నారు అంటే ప్రపంచమంటే ఏమీ లేదు, అహంకారమే ప్రపంచం. అహంకారం ఉంటే అంతా ఉంది, అది లేకపోతే ఏదీ లేదు. అహంకారానికి మరో రూపమే ప్రపంచం. యిప్పుడు పేర్లు కోసమే మనం అన్నీ చేస్తున్నాము. పేర్లు రాయకపోతే ఎవడూ ఏమీ ఇవ్వడు? అసలు మనం ఏది మర్చిపోవాలో దాని చుట్టూ తిరుగుతున్నాము. మన రూపం, మన నామమే మనలను బంధిస్తున్నాయి. రూపము, నామము ఈ రెండింటిలో నుండి తప్పుకొంటే ఏమీ లేదు. అయితే యిది మీకు నేను చెపుతున్నాను కాని మీకు అర్థమయ్యేలాగ చెప్పలేకపోతున్నానేమో అనిపిస్తోంది. రూపము, నామము ఈ రెండింటిని మర్చిపోయి పనులు చెయ్యి. అప్పుడు నీకు పుణ్య సంస్కారం పెరుగుతుంది, వికాసం పెరుగుతుంది, బుద్ధి యొక్క లోతులు పెరుగుతాయి, బ్రాహ్మీస్థితిని పొందటానికి నీకు అర్హత కలుగుతుంది. బయట గొడవలు మనకు వద్దు. మన రూపం, మన నామం మర్చిపోతే సరిపోతుంది.

అంతా ఈశ్వరుడే. మనం చేసేది సున్న. అంటే ఈశ్వరుడు చేసే దానినే మనం





ఉన్నావు. అది నీకు అనుభవైకవేద్యం అయ్యేవరకు కోట్లాది సంవత్సరాలు ఇలా శవాలను మోస్తూ ఉండవలసిందే, ఇలా ఎన్నిసార్లు పుడతావో, ఎన్నిసార్లు చనిపోతావో, ఎన్ని కర్మలు అనుభవించాలో, మీ నెత్తిమీద ఎన్ని గొడవలు ఉన్నాయో ఎవరు చెప్పగలరు. రేపటి రోజు ఎలా ఉంటుందో తెలియదు కదా! ఇప్పుడు మీకు రోజులు సుఖంగా వెళుతూ ఉండవచ్చు, రేపు ఏ కొడుకో, ఏ కోడలో వచ్చి నీ వీపు చిట్లగొట్టవచ్చు. ఎవరు వచ్చి ఏ గొడవలు చేసినా వారిని మీ ప్రారబ్ధమే తీసుకొని వస్తుంది. పూరికే ఆ రూపాలు మనకి కనిపిస్తున్నాయి కాని వారిని మన ప్రారబ్ధమే మోసుకొని వస్తోంది, అది మీరు గ్రహించాలి. ప్రారబ్ధం అనుభవిస్తే పోతుంది అని ఆచార్యులవారు చెప్పారు. ప్రారబ్ధాన్ని అసలు నువ్వు అనుభవించనక్కరలేదు అన్నారు భగవాన్. నీకు దేహబుద్ధి ఉన్నప్పుడు ప్రారబ్ధం అనుభవించాలి. ప్రారబ్ధం అనుభవించేది దేహం. నువ్వు ఏదిగా ఉన్నావో ఆ సద్వస్తువుకు ప్రారబ్ధం లేదు. ఎందుచేతనంటే అది పుట్టలేదు. దేహం పుట్టింది. పుట్టింది అనుభవిస్తుంది. నీవు పుట్టలేదు కదా! అందుచేత నువ్వు ప్రారబ్ధం అనుభవించనక్కరలేదు అని చెప్పారు. మీరందరూ ఆ స్థితికి రావాలి. ప్రారబ్ధం మంచిగా ఉంది అనుకో, లేకపోతే ప్రారబ్ధం చెడ్డగా ఉంది అనుకో ప్రారబ్ధం యొక్క మంచి, ప్రారబ్ధం యొక్క చెడ్డ కూడా మనోకల్పితాలే. చైతన్యంలో ఇవి ఏమీ లేవు. చైతన్యంలో అసలు ద్వైతం లేదు.

ఎక్కడికో, ఎక్కడికో తిరిగినట్లు మీకు స్వప్నాలు వస్తూ ఉంటాయి. మెలకువ వచ్చాక ఆ స్వప్నంలో జరిగిన సంఘటనలు అన్నీ కూడా అసత్యం అని మీకు తెలుస్తుంది. అలాగే ఈ శరీరాలతోటి ఎన్నిసార్లు పుడుతున్నావు, ఎన్నిసార్లు చనిపోతున్నావు, ఇలా వేలాది శరీరాలు వెళ్ళిపోతున్నాయి, అవి మానవశరీరాలు అవ్వవచ్చు, జంతుశరీరాలు అవ్వవచ్చు. బాబూ అందులో ఏ శరీరం నీది? నువ్వు పుట్టక ముందు గొడవలు వద్దు, చనిపోయిన తరువాత గొడవలు వద్దు. నువ్వు సాధనచేసి, సత్పురుషుల సాంగత్యం చేసి సత్యానుభవం పొందటానికి ప్రయత్నం చెయ్యి, నీకు హోలీ కంపెనీ దొరకాలి కాని అంతా సాధ్యమే. మనం పుట్టకముందు ఎక్కడి నుంచి వచ్చాము? చనిపోయిన తరువాత ఎక్కడికి వెళతాము? అనే గొడవలు వద్దు. ప్రస్తుతం నువ్వు ఉన్నావా? లేదా? నువ్వు ఉన్నట్లు నీకు తెలుస్తోంది కదా! దాని గురించి విచారణ చెయ్యి, యిప్పుడు మనం నేను, నేను అంటున్నాము. ఆ నేను నిజం అనుకోవటం వలన దానిని ముస్తాబు చేస్తున్నాము. దానిని ముస్తాబు చేస్తూ ఉంటే అది

ఎక్కడ చస్తుంది. ఆ నేను నిజం అనుకోవటం వలన, ఆ నేను మనమే అనుకోవటం వలన దానినుండి విడుదలపొందటానికి మనం ప్రయత్నం చేయటం లేదు. అది నువ్వు కాదని నీకు తెలిసినప్పుడు దానిని ధ్వంసం చెయ్యటానికి ప్రయత్నం చేస్తావు. ఈ ఆధ్యాత్మిక జీవితంలో మనస్సును నాశనం చెయ్యటమే మన గమ్యం. ఎక్సెప్ట్ ట్రూత్, ఎక్సెప్ట్ బ్రహ్మం ఎవ్విరిథింగ్ ఈజ్ క్రియేటెడ్ బై ద మైండ్. మనస్సు ఉంటే అంతా ఉంది, అది లేకపోతే ఏమీ లేదు. ఆ మనస్సును నాశనం చెయ్యి.

ఇది దేహము, ఇది మనస్సు, ఇది చైతన్యం అని వాటిని విడదీసెయ్యి. వాటిని ఏకం చెయ్యవద్దు. మీకు చనిపోయేటప్పుడు ఎందుకు భయం వేస్తోంది? ఎవరికి భయం వేస్తోంది? ఎవరు చనిపోతున్నారు? దేహం చనిపోతోంది. దేహం చనిపోయేటప్పుడు నేను చనిపోతున్నాను అని మనస్సు అనుకొంటోంది. ఇక్కడ మనస్సు చనిపోవటం లేదు కాని ఆ దేహాన్ని నేను అని మనస్సు అనుకోవటం వలన నేను చనిపోతున్నాను అని మనస్సు అనుకొంటోంది కాని అది చావదు. భౌతికమైన అగ్ని దానిని కాల్చలేదు. ఈ శరీరం ఏదో రోజున కాలిబూడిద అయిపోతుంది. మనలో వాసనలు ఉంటాయి కదా అందుచేత ఆటోమేటిక్‌గా ఇంకో శరీరం వచ్చేస్తుంది. అందుచేత ఓ అరుణాచలేశ్వరుడా! ఈ శరీరాన్ని స్మశానానికి తీసుకొని వెళ్ళి కాల్చి బూడిద చేయకముందే నీ జ్ఞానాగ్నిని పంపించి నా సూక్ష్మశరీరాన్ని అంటే మనస్సును కాల్చిబూడిద చెయ్యి అన్నారు భగవాన్. అప్పుడు ఇంక నాకు పునర్జన్మ లేదు, ఇంక శవాలను మోయనక్కరలేదు. యిది 100% సత్యం. ఇది మీకు అందటం లేదు కాబట్టి అసత్యంకింద మీకు అనిపిస్తుంది. మీ బుద్ధి విశాలం అవ్వలేదు కాబట్టి ఇవన్నీ అబద్ధాలకింద మీకు అనిపిస్తాయి.

యిప్పుడు నాకు సినిమాకు వెళ్ళాలని ఉంది. సినిమాకు వెళ్ళాలని ఎవరికి అనిపిస్తోంది. మనస్సుకు అనిపిస్తోంది, శరీరానికి కాదు. వాసనలు మనస్సులో ఉంటాయి. అప్పుడు బుద్ధి ఏమి చెయ్యాలి అంటే మనస్సును ఎడ్యుకేట్ చెయ్యాలి. యిప్పుడు మీ ఇంట్లో పిల్లలకు మీరు ఎలా బుద్ధి చెపుతారో అలాగ మీ మనస్సుకు బుద్ధి చెప్పాలి. మీ మనస్సుకు బుద్ధి చెప్పకోవటంకంటే సాధన ఏముంది? సాధన చేసేవాడు బహుజాగ్రత్తగా ఉండాలి. నీ





మనస్సును నువ్వు బాగుచేసుకోవటం మానేసి ఎవడో వచ్చి బాగుచేస్తాడని కనిపెట్టుకొని ఉండవద్దు. నీ అంతట నువ్వు కృషి చేసుకోవాలి. మనకు అనేక స్వప్నాలు వస్తాయి. మెలకువ వచ్చాక అవి అన్నీ అబద్ధం అని మీకు తెలుస్తుంది. అలాగే నువ్వు ఏ జన్మలో అయితే సత్యాన్ని రీలైజ్ చేసావో అప్పుడు గతజన్మలు అన్నీ స్వప్న సమానం అని నీకు గోచరమవుతాయి. మనకు గీత చెప్పనివ్వండి, బుద్ధుడు చెప్పనివ్వండి, యేసు చెప్పనివ్వండి ఎవరు చెప్పినా మనకు బుద్ధిరాదు. దానికి కారణం ఏమిటి అంటే మనం చెడ్డవారము అనికాదు, మనలో ఉన్న వాసనల యొక్క వేగం వలన వారు చెప్పింది మనం పట్టుకోము. వారు చెప్పింది సత్యమే అయినా వాసనల యొక్క వేగం ఉన్నప్పుడు మన బుద్ధి దానిని పట్టుకోదు. విశ్వామిత్రుడు ఆయన విశ్వానికి మిత్రుడు, సృష్టికి ప్రతి సృష్టి చేయగలవాడు, రాముడికి లక్ష్మణుడికి విలువిద్య నేర్పాడు. విశ్వామిత్రుడికి కోపం ఎక్కువ. ఆయనకు కోపం ఉన్నప్పటికి బ్రాహ్మీస్థితిని పొందాడు. కాని కోపం వచ్చినప్పుడు మరల పతనం అవుతూ ఉండేవాడు. అయ్యో మనం యింత తపస్సు చేసి, గొప్పస్థితిని పొందికూడా కోపం వలన మరల పతనమవుతున్నాము అని గ్రహించి, చివరకు ఆ కోపాన్ని కూడా కాల్చేసి మహోన్నతమైన స్థితిని అందుకొన్నాడు.

మీ గొడవలు నాకెందుకు, నేను సుఖాన్ని అనుభవిస్తున్నాను, హృదయం ఖాళీ అయ్యింది, సుఖంగా ఉన్నాను. మీరు ఎలా ఉన్నారో నాకు తెలియదు, నేను మటుకు సుఖంగా ఉన్నాను. అయితే ఈ సుఖాన్ని మీరు కూడా పొందవచ్చు. ఒకవేళ మీ కుటుంబ పరిస్థితులు మీకు వ్యతిరేకంగా ఉన్నా కూడా దీనిని పొందవచ్చు ఎందుచేతనంటే ఇది హృదయంలో పొందేది కదా. మీలో ఎవరైనా పొందుతారేమో అని చెప్పటంకాని లేకపోతే చించినాడ రావలసిన పనిలేదు. చావుపుట్టుకల గురించి ఆలోచించవద్దు. ఆలోచించినా అవి నీకు లేవు. యివన్నీ అనవసరం గొడవలు. చనిపోవటం, పుట్టటం, ప్రారబ్ధం ఇవి అన్నీ దేహానికి సంబంధించిన గొడవలు, ఆత్మకి కాదు. ప్రతీ మనిషి ఏమనుకొంటాడు అంటే నేను దేహ మాత్రుడినే, యింద్రియమాత్రుడినే, మనస్సుమాత్రుడినే, అహంకారమాత్రుడినే అని అనుకొంటాడు. అంటేవాడు దేహానికి, యింద్రియాలకు, మనస్సుకు పరిమితమై ఉంటాడు. శవబుద్ధికి పరిమితమై ఉంటాడు. సత్పురుషుల సహవాసం వలన ప్రయోజనం ఏమిటి అంటే వర్షాకాలంలో ఆకాశంలో సడన్‌గా ఎలా మెరుస్తుందో అలాగ సత్పురుషుల సహవాసం వలన మీ హృదయంలో ఉన్న

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

# వందే శంకరాచార్యం

శంకర భగవత్పాదులుగా, జగద్గురువుగా పిలువబడే శ్రీ ఆదిశంకరాచార్యులు, క్రీ।।శ।। 788 వైశాఖ శుద్ధ పంచమినాడు కేరళ రాష్ట్రములోని కాలడి గ్రామములో ఆర్యాంబ, శివగురువు పుణ్యదంపతులకు వరప్రసాదంగా ఒక దేహాన్ని ధరించిన శంకరుడు 32 సంవత్సరములు ఈ భూమిపై సంచరించారు. ఏకసంతాగ్రాహి అయిన శంకరుడు చిన్న వయసులోనే సకల విద్యలు, శాస్త్రాలు అభ్యసించాడు. విద్యాభ్యాసం ముగిసిన తరువాత తల్లి అనుమతితో సన్యాసం తీసుకొని, తన గురువైన గోవింద భగవత్పాదులను దర్శించి, కాశీ చేరుకున్నారు. తరువాత కాలంలో ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత మున్నగు వాటికి భాష్యాలు వ్రాసారు మరియు అనేక స్తోత్రగ్రంథాలు రచించారు. శృంగేరి, ద్వారక, పూరీ, బదరీలలో అనగా నాలుగు దిక్కులలో నాలుగు మఠాలను స్థాపించి, మానవాళికి ఎంతోమేలు చేసారు. ఆ శంకరమఠములు శంకర సిద్ధాంతాలకు, శంకర బోధకు దీపస్థంభాలుగా నిరంతరం పనిచేస్తున్నాయి. శంకరులు అద్వైత సారాన్ని క్లుప్తంగా ఈ విధంగా వివరించారు "బ్రహ్మసత్యం జగన్మిధ్యా జీవోబ్రహ్మైవ నాపరః" అనగా కేవలం ఉన్నది బ్రహ్మమొక్కటే! అది అనంతం, అద్వితీయం. అదియే పారమార్థిక సత్యం! జీవుడు, జగత్తు, ఈశ్వరుడు ముత్యపుచిప్పలో వెండివలె అందులో కల్పనా మాత్రులే! దుఃఖమునకు, అశాంతికి, జనన మరణ సంసార చక్రమునకు బీజము దేహాత్మబుద్ధి. దేహత్రయమందలి అభిమానమే స్వరూప ఆనందప్రాప్తికి అవరోధము. అజ్ఞానం ఉన్నంతకాలం అశాంతి వచ్చితీరుతుంది. కోర్కెలు ఉన్నంతకాలం పునర్జన్మలు వచ్చి తీరుతాయి. శాంతికి, అమృతస్థితికి బీజము బ్రహ్మాత్మబుద్ధి. భక్తి, జ్ఞాన, వైరాగ్యాదులను ప్రబోధంచేసి, అజ్ఞానాంధకారాన్ని నిర్మూలించి, మనసు స్వరూప అమృతస్థితిలోకి మేల్కొలుపుటకు వచ్చిన పరమశివుడే ఆదిశంకరాచార్యులు. కాబట్టి బ్రహ్మమును తానుగా అనుభవైకవేద్యం చేసుకొనుటయే మానవుడి గమ్యం.

(ది. 04-05-2014 శ్రీ శంకర జయంతి సందర్భంగా)

- చావలి సూర్యనారాయణమూర్తి, అమలాపురం

# బుద్ధం శరణం గచ్ఛామి - 2

'బుద్ధుడు' అంటే వ్యక్తికాదు. ఉనికి. బుద్ధ సుగుణాలు, ధర్మపు సుగుణాలు, ఆచార్యుని సుగుణాలు నాకు నిర్వాణం పొందటానికి సహకరించుగాక అని అర్థం. పది పారమితలు "దానశీలత, శీల సంప్షత, కామం పట్ల వైరాగ్యము, రాగ ద్వేషాలకు దూరంగా ఉండటం, వీర్యం, ఓర్పు సత్య సంధత, ధృఢ నిశ్చయం, మైత్రి సమకూర్చుట, సుఖదుఃఖాలు సమానంగా స్వీకరించటం. ధమ్మాకు అర్థం ప్రాజ్ఞ - ఆ మార్గం గుండా ముందు సాగువారు. తెలుసుకోవటం ద్వారా దుఃఖాన్ని అవగతం చేసుకోవటం. సత్యం అర్థం చేసుకొంటే దుఃఖ కారణం నాశనమౌతుంది. ధర్మం నిరంతరం అభ్యాసం, కఠిన పరిశ్రమ ద్వారా సాధించగలిగింది నిర్వాణ సుఖమౌతుంది. వివేకానంద "బుద్ధుడు తన మహా విరోధిని కూడా ముక్తి నొసగ్చినాడు. తనను నిరంతరం తీవ్రంగా ద్వేషించుటచే ఆయన గురించే ఆలోచించటం చేత ఆ ధ్యాస ఆతని మనస్సును నిర్మలం చేసింది సిద్ధిపురుషునిగా చేసాడు. అతన్ని తలచుకోవటం చేతనే పవిత్రమొనర్చాడు. లోకంలో గురువులు అందరిలోకెల్ల అత్యంత శ్రేష్ట గురువు. అతనితో పోలికలు ఉన్నవారు సాటిగాగల వారు లేరు" అన్నారు. మనస్సు నాశనమైనప్పుడు అహంకారం ఏమీ మిగలదు. దాన్ని బుద్ధుడు 'నాస్తి' అంటాడు. దాన్ని అపార్థం చేసుకొంటాము. బుద్ధుడు 'శ్రద్ధ' అన్నాడు. దాన్ని అనువదించటం కుదరదు. నమ్మకం, విశ్వాసం, నిష్ట అని పదాలు జరిగాయి 'ఓ నిశ్చయమని' దాన్ని స్వఆత్మ గురించే అది ప్రాప్తించి తీరుతుందని నిశ్చయం. బుద్ధుడు ఏది సత్యం అన్న విషయం పట్లే ఖచ్చితంగా ఉండేవాడు. ఆయన ప్రగాఢ సందేశం మహాకరుణ, మహాకార్యం ఎవ్వరూ ఇప్పటివరకూ చెయ్యలేదు. ఏమతానుయాయులకు రాజీపడలేదు. సుస్థిరుడై, స్థితుడైయాడు. అందుకే అంత స్వేచ్ఛగా ఉన్నాడు. తనను తాను అర్థం చేసుకోవటం అంటే తనకు తానే సహజంగా ఆనందంగా ఉండటం. ఆ స్మృతిలో మనం విశ్రాంతిగా ఉండటం. ఏ వ్యక్తి దుఃఖాన్ని కోరుకోడు ఆ వ్యక్తే కోరికలు కోరుతూ అనుబంధంగా దుఃఖాన్ని కోరి తెచ్చుకొంటాడు. మనం కోరికల మూలాన్ని నరికివేయాలి. ఉన్నది ఉన్నట్లుగా విశ్వం యొక్క ఉనికి తెలుసుకొంటే కోరికే రాదు. దుఃఖమే రాదు. కోరిక మనకు అలవాటైపోయింది, వ్యసనమై యాంత్రికమైపోయింది. మన ప్రమేయం లేకుండా కోరిక సాగిపోతుంది. దాని శక్తి దానికి ఉంది. జరగబోయే పరిణామాలకు ఉదాసీనంగా ఉండాలి. బుద్ధుడు ఎక్కడికి వెళ్ళినా చెట్లు ఆయన సమక్షంలో అనుభూతి చెంది కాలం కాని కాలంలో పూలు పూచేవి. ఆయన శరీరం చుట్టు పన్నెండు మైళ్ళు గాఢ నిశ్శబ్దం హఠాత్తుగా ఆవరించేది.

- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం